

బోథ్ : కుచులాపూర్‌లో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాస్



బజార్‌హత్నూర్ : మంజారంతండాలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



తాంసిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ మంజులాశ్రీధర్ రెడ్డి

# ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్‌ఎస్

- రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ
- అభివృద్ధి, పథకాలు, మ్యానిఫెస్టోను వివరిస్తూ నాయకులు, కార్యకర్తలు ప్రచారం



ఇచ్చోడ: వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

బోథ్, నవంబర్ 3 : సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని కుచులాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్లలో చేసిన అభివృద్ధి, మళ్లీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సంక్షేమ పథకాల గురించి వివరించి కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు బీ శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కే ప్రశాంత్, అల్లకొండ ప్రశాంత్, ఎం రాజేశ్వర్, రమేశ్, మహిపాల్, చంద్రమోహన్, రాయలు, భీంరావ్ తదితరులు పాల్గొన్నారు.

### కన్నుగట్టలో ఇంటింటి ప్రచారం...

కన్నుగట్టలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విరిస్తూ కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ మల్లెపూల సుభాష్, నాయకులు రవీందర్‌యాదవ్, బీమ బుచ్చన్న, ఎస్వీ రమణ, దేవీదాస్, గంగాధర్, ఇస్తారి, కైలాస్, గంగయ్య పాల్గొన్నారు.

### సొనాల మండలంలో..

సొనాల, నవంబర్ 3 : సొనాల మండలంలోని సాకెర, సూర్యనగర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, సాకెర సర్పంచ్ మీరాబాయి–కుమార్‌సింగ్, ఎంపీటీసీ జమున–రాజేశ్వర్, ఈశ్వర్, అభిలాష్, రోహిదాస్, హరీశ్, మహేందర్, సుగుణాకర్, సుధీర్ రెడ్డి, నరేందర్, రమేశ్, షాదుల్లా పాల్గొన్నారు.

### ఇంటింటికీ ప్రచారం

సొనాల, నవంబర్ 3 : సొనాలలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జాదవ్ అనిల్‌కు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ సదానందం, నాయకులు శంకర్, జీవన్, సంతోష్, మహేశ్, రాజన్న పాల్గొన్నారు.

### నవేగాం గ్రామంలో..

ఇచ్చోడ, నవంబర్ 3 : మండలంలోని నవేగాం గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల ప్రీతమ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు ముండే పాండు, మాజీ మండలాధ్యక్షుడు మెరాజ్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ నార్వాడే రమేశ్, సాబీర్, ఇచ్చోడ ఉపసర్పంచ్ శిరీష్ రెడ్డి, కృష్ణకుమార్, మాజీ ఎంపీటీసీ దయాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మహేందర్, హరన్ సుభాష్ పాటిల్, గిత్తే నంద కిశోర్, ఎంపీటీసీ వెంకటేశ్, కలీం, నరాల శ్రీనివాస్, గోనె లక్ష్మి, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బజార్‌హత్నూర్‌లో..

బజార్‌హత్నూర్, నవంబర్ 3 : మండలంలోని మంజారం తండా గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మేకల వెంకన్న, నాయకులు చట్ల గజ్జయ్య, అల్కె గణేశ్, కొత్త శంకర్, నానం రమణ, చిల్కూరి భూమన్న, చైతన్య, సాయన్న, బొడ్డు,శ్రీనివాస్, మడిగే రమణ, జ్ఞానేశ్వర్, మధుకర్, శేఖర్, నిస్తే కైలాస్, గంట చిన్నయ్య, ప్రేందాస్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

### నేరడిగొండలో..

నేరడిగొండ, నవంబర్ 3 : నేరడిగొండలో బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ తిరుగుతూ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన పథకాలను ప్రజలకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎలేటి మహేందర్ రెడ్డి, సర్పంచ్ విశాల్‌కుమార్, మాజీ జడ్పీటీసీ సయ్యద్ జహీర్, నాయకులు చంద్రశేఖర్‌యాదవ్, మండాడి కృష్ణ, సుజిల్‌కుమార్, సురేందర్, పాండు, గులాబ్‌సింగ్, లచ్చన్న, కమలాకర్‌రెడ్డి, మదన్‌సింగ్, వసంత్‌రావ్, నారాయణ పాల్గొన్నారు.



నేరడిగొండలో ఓటును అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



భీంపూర్: కరణ్‌వాడిలో

### కాంగ్రెస్‌వి భరోసా లేని పథకాలు

తాంసి, నవంబర్ 3 : కాంగ్రెస్ పార్టీవి భరోసా లేని పథకాలని, వారి పాలనలో గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని ఎంపీపీ సురకుంటి మంజులాశ్రీధర్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ రాష్ట్రం అంధకారంలోకి పోతుందని వాపోయారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ అరుణ్‌కుమార్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందని మరోసారి బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, సర్పంచ్‌లు స్వప్న రత్న ప్రకాశ్, సదానందం, వెంకన్న, తూర్పుబాయి యశ్వంత్, అండె అశోక్, అలాలి జ్యోతి నర్సింగ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### భీంపూర్ మండలంలో..

భీంపూర్, నవంబర్ 3 : భీంపూర్ మండలం కరణ్‌వాడి, అంతర్గాం, గోముత్రి గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు గడపగడపకూ ప్రచారం చేశారు. కారు గుర్తుకే ఓటేసి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాగా అర్లి(టీ) బ్రహ్మంగారి ఆలయంలో వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, నాయకులు పూజలు చేశారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్‌ఎస్ సర్కారు ఏర్పడి, కేసీఆర్ సీఎం అయిన వెంటనే తాము కందిమల్లయ్య పల్లెకు వెళ్లి బ్రహ్మంగారి దర్శనం చేసుకుంటామని మొక్కుకున్నారు. అలాగే అంతర్గాం గ్రామానికి చెందిన యువనాయకుడు బక్కి కపిల్‌యాదవ్ జాదవ్ అనిల్ గెలిచిన తరువాతనే పాదరక్షలు ధరిస్తానని దీక్ష తీసుకున్నారు. ఇదే గ్రామానికి చెందిన కునార్పు అశోక్‌యాదవ్ జాదవ్ అనిల్‌కు భారీ మెజారిటీ వస్తే తిరుమల దర్శనం చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, నాయకులు నరేందర్‌యాదవ్, షేక్ అఫ్రోజ్,రెడ్డి, దేవన్న, మార్సెట్టి అనిల్, ఎం కల్చాప్ యాదవ్, సంజీవ్‌రెడ్డి, జహూర్‌అహ్మద్, రుద్ర గంగయ్య, సర్పంచ్‌లు నిమ్మ వేణుయాదవ్, బక్కి లలిత, కరీం, బాదర్, ఉపసర్పంచ్‌లు నర్సింహులు యాదవ్, దొంతుల సుభాష్, జాదవ్ రవీందర్ పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌తోనే మరింత అభివృద్ధి సాధ్యం

తాంసి, నవంబర్ 3 : బీఆర్‌ఎస్‌తోనే మరింత అభివృద్ధి సాధ్యమని బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్ అన్నారు. తలమడుగు మండలంలోని పల్లి(బీ), లచ్చంపూర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం గడపగడపకూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేశ్, నాయకులు ముడుపు కేదారేశ్వర్ రెడ్డి, సునీతా రెడ్డి, పల్లవి, ప్రశాంత్, పోచన్న అశోక్, గజానన్, వెంకన్న, జాదవ్ అజయ్, మల్లేశ్, రత్నపూర్ సర్పంచ్ రాంబాయి, లచ్చంపూర్ సర్పంచ్ ముల్కాల గంగమ్మ రాజేశ్వర్, పల్లి(బీ) సర్పంచ్ మల్కు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బోథ్‌లో బందోబస్తు ఏర్పాటు

బోథ్, నవంబర్ 3: బోథ్‌లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో శుక్రవారం బందోబస్తు ఏర్పాటు చేశారు. డీఎస్పీ పోతారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బోథ్ సీఐ భీమేశ్ బందోబస్తును పర్యవేక్షించారు. రోడ్డుకు ఇరువైపులా బారికేడ్లు పెట్టించారు. వంద మీటర్ల దూరంలోనే స్టాఫ్ బోర్డులు ఏర్పాటు చేయించారు. అనుమతి ఉన్న అధికారులను మాత్రమే లోనికి అనుమతించారు. పిప్పల్‌ధరి, కొత్తకాలనీలకు వెళ్లే వారిని ఐసీడీఎస్ కార్యాలయం పక్కనున్న రోడ్డు ద్వారా వెళ్లాలని సూచించారు. ఆర్వో కార్యాలయం వద్ద ప్రధాన ద్వారం ముందు మెటల్ డిటెక్టర్ ఏర్పాటు చేయించి తనిఖీలు చేశాకే లోనికి అనుమతించారు. బందోబస్తులో ఇచ్చోడ సీఐ చంద్రశేఖర్, బోథ్, బజార్‌హత్నూర్ ఎస్‌ఐలు రాము, నరేశ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



బోథ్‌లో నామినేషన్ కేంద్రం వద్ద సిబ్బందికి సూచనలు ఇస్తున్న సీఐ భీమేశ్

## వాహనాల తనిఖీ

బోథ్, నవంబర్ 3: బోథ్ నియోజకవర్గ పరిధిలోని ఘన్‌పూర్ అంతర్రాష్ట్ర చెక్ పోస్టు వద్ద శుక్రవారం సాయంత్రం పోలీసులు తనిఖీలు చేపట్టారు. మహారాష్ట్ర వైపు నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కార్లు, జీపులు, ఆటోలు, లారీలు, బస్సులు, ద్విచక్రవాహనాలను ఆపి తనిఖీ చేశారు. తనిఖీలను వీడియోలో చిత్రీకరించారు. తనిఖీలో ఎంపీడీవో సుశీల్, ఎస్‌ఎస్‌టీ బృందం, పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నేషనల్ అచ్చీవ్‌మెంట్ సర్వే పరీక్షలు

ఇచ్చోడ, నవంబర్ 3: ఇచ్చోడ, సిరికొండ మండలాల్లోని ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి విద్యార్థులకు, ప్రాథమిక ఉన్నత, గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో ఆరు, తొమ్మిదో తరగతి విద్యార్థులకు నేషనల్ అచ్చీవ్‌మెంట్ సర్వే పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిరికొండ మండలంలోని జడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాల, రాయిగూడ ఆశ్రమ పాఠశాలలో పరీక్ష కేంద్రాలను అచ్చీవ్‌మెంట్ నోడల్ అధికారి సునీల్ పరిశీలించారు. కార్యక్రమంలో సీఆర్పీలు రవీందర్, శ్యాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.